ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

చిట్యాలలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

కట్టంగూర్/చిట్యాల/నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండలం అయిటిపాముల, కట్టంగూర్, చిట్యాల, నార్కట్‌పల్లిలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, నిర్వాహకులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలిపారు.ప్రతి రోజు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లుకు పంపి, కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ వెబ్ సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో 370 కేంద్రాల్లో ఇప్పటి వరకు 8,809 మంది రైతుల నుంచి 63,500మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 12.66కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలన్నారు. కార్యక్రమాల్లో సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి, చిట్యాలలో డీటీ లింగస్వామి, కట్టంగూర్ ఏపీఎం కప్పరాజు సైదులు, చిట్యాల పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మచారి ,నకిరేకల్ క్లస్టర్ అధికారి సురేశ్, సీఈఓ బండ మల్లారెడ్డి, సిబ్బంది చెరుకు చంద్రయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కట్టంగూర్ :కల్మెరలో ఉపాధిహామీ పనుల మస్టర్‌ను పరిశీలించి కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ రాంమోహన్

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 12 : మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ కరుణాకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తదితర వసతుల గురించి ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కూలీలు ప్రతి ఒక్కరికి రూ.300 రూపాయల వేతనం రావాలంటే కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 6 గంటలకే పనులకు రావాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీఓ సూర్యనాయక్,పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని కల్మెర గ్రామంలోని తెట్టేకుంటలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఏపీఓ కడెం రాంమోహన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి కూలీల వేతనాలను రూ.272నుండి రూ.300వరకు పెంచినందని తెలిపారు. మండలంలో 2800 మంది కూలీలు పని చేస్తున్నారని, 5వేల వరకు పెంచేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి రోజు ఫీల్డ్‌అసిస్టెంట్లు పనులకు పర్యవేక్షించడంతో పాటు కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు ఉన్నారు.

వృథా నీటిని అరికట్టేందుకు కృషి

వృథాగా పోతున్న నీటిని పరిశీలిస్తున్న ఏఈ రాములు

శాలిగౌరారం, ఏప్రిల్ 12: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే పల్లివాడ ఆనకట్ట వద్ద వృథాగా పోతున్న నీటిని అరికట్టేందుకు తమపై అధికారుల దృష్టికి కెళ్తామని నీటిపారుదల శాఖ ఏఈ రాములు అన్నారు. శుక్రవారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో కలిసి రామన్నపేట మండలం పల్లివాడ ఆనకట్ట వద్దకు చేరుకొని వృథాగా పోతున్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే హెడ్‌వర్క్ వద్ద గుర్రపు డెక్క, చెత్త చెదారం భాగా పేరుకుపోయినందున నీరు రావడం తగ్గిందన్నారు. ఈ విషయాన్ని తమపై అధికారులకు సమాచారం ఇస్తానని చెప్పారు. రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి, పడాల రమేశ్, లింగస్వామి ఉన్నారు.

బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మహేందర్

మహేందర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎంపీ కృష్ణయ్య

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12 : బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని యెడవల్లి గ్రామానికి చెందిన అందోజు మహేందర్‌ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

FLAT FOR SALE
★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711.
NT-718

PLOT FOR SALE
★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711.
NT-720

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

చెరువులన్నీ ఖాళీ

- అడుగంటిన భూగర్భ జలాలు
- సాగర్ నియోజకవర్గంలో 200పైగా చెరువులు కుంటలు
- ఒక్క దాంట్లో చుక్క నీరు కరువే
- పాలేరు రిజర్వాయర్‌కు ఎడమ కాల్వ ద్వారా నీరు విడుదలపై ఆగ్రహం

అనుముల మండలంలో ఎండిపోయిన పేరూరు చెరువు

సాగర్ ఎడమ కాల్వ నీటితో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపి ప్రజలు,పశువులు, మూగజీవాల తాగునీటి అవసరాలను తీర్చాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

హాలియా, ఏప్రిల్ 10 : నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలు గత దశాబ్ద కాలంలో మునుపెన్నడూ లేని విధంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కొన్ని నెలలుగా సాగు, తాగునీరు లేక అల్లాడుతున్నారు.వాగు వంకలు పూర్తిగా ఎండిపోయాయి. చెరువులు, వ్యవసాయ భూములు నెర్రెలు బారాయి. ఈ ఏడాది నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ప్రస్తుత వేసవిలో ఎండ తీవ్రత పెరుగడంతో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయాయి.

చెరువుల్లో చుక్క నీరు లేదు..

తలాపున కృష్ణమ్మ పరుగెడుతున్నప్పటికీ నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలు తాగు, సాగునీరు అల్లాడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చాక తాగునీటి అవసరాల కోసం ఎక్కడో 100 కిలోమీటర్ల దూరంగా ఉన్న ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటిక రెండు సార్లు సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసింది. కానీ పక్కన ఉన్న నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ఒక్క చెరువుకు కూడ సాగర్ ఎడమ కాల్వ నీటితో నింపలేదు. నియోజకవర్గ వ్యాప్తంగా 200 పైగా చెరువులు కుంటలు ఉన్నాయి. త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రిజర్వాయర్ తప్ప నియోజకవర్గంలో ఏ ఒక్క చెరువులో కూడ నీరు లేదు. దాంతో వ్యవసాయ పంపు సెట్లే కాదు ఇండ్లలో బోర్లు కూడ ఐదు నిమిషాల కంటే ఎక్కువ నీళ్లు పోయడం లేదు. హాలియా మరికొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయాయి. అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో తాగునీటి సమస్యలను ప్రత్యక్షంగా చూస్తున్నప్పటికీ నోరు విప్పడం లేదు. సాగర్ ఎడమ కాల్వ నీటితో చెరువులు నింపి సాగు, తాగునీటి అవసరాలను తీర్చాలని ఈ ప్రాంత రైతులు గత రెండు మాసాలుగా ప్రభుత్వ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులు, అధికారులకు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు.

ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి

ఎడమ కాల్వ నీటితో చెరువులను నింపాలి

మా గ్రామంలో సోమ సముద్రం చెరువు కింద దశాబ్దకాలంగా ఎప్పుడు ఎండిపోలేదు. ఈఏడాది ఎండిపోయింది. దీంతో ప్రజలకు, పశుపక్ష్యాదులకు తాగేందుకు నీరులేక ఇబ్బందిపడుతున్నారు. భూగర్భజలమట్టం పూర్తిగా అడుగంటింది. ప్రభుత్వం స్పందించి ఎడమ కాల్వ నీటితో చెరువును నింపాలి. ప్రజలతో పాటు పశువులకు తాగునీటి కోరత తొలగిపోతుంది.

-రాయనబోయిన రామలింగయ్య, పేరూరు.

ఎండిపోయిన హాలియా వాగు

తిరునగరు గంగాధర్ సేవలు ఎనలేనివి

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

గంగాధర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు.

మిర్యాలగూడ, ఏప్రిల్ 12: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సైనికుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరునగరు గంగాధర్ మిర్యాలగూడ ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం గంగాధర్ జయంతి సందర్భంగా పట్టణంలోని సాగర్‌రోడ్డులోగల ఆయన విగ్రహానికి భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన వెంట మెరు గు రోశయ్య, ఉబ్బపల్లి మధుసూదన్‌రావు, సలీం, బంటు శ్రీనివాస్, ఉదయ్‌భాస్కర్, లింగారెడ్డి, మామిడాల ఎల్లమ్మ, కూనల గోపాలకృష్ణ, ఖాదర్, గోవిందరెడ్డి ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నకిరేకల్ : మంగళపల్లి బస్టాండులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌వీఆర్ చైర్మన్ సందినేని వెంకటేశ్వర్‌రావు

నకిరేకల్, ఏప్రిల్ 12 : మండలంలోని మంగళపల్లి గ్రామంలో ప్రయాణీకుల సౌకర్యార్థం బస్టాండులో ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చైర్మన్ సందినేని వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, నాయకులు బాచుపల్లి లింగరావు, పాండరావు, ప్రభాకర్‌రావు, వెంకన్న, యాదగిరి, ఈశ్వరచారి, మహేశ్, తిరుమలేశ్, శివాజీ పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

త్రిపురారం, ఏప్రిల్ 12: దామరచర్ల మండలం వాచ్యాతండా గ్రామానికి చెందిన లావూరి సూక్యా(62) త్రిపురారం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..సూక్యా15 ఏళ్లుగా త్రిపురారంలోని మర్ల చంద్రారెడ్డి వద్ద జీతం ఉంటున్నాడు. కొద్దిరోజులుగా సూక్యా కడుపు నొప్పితో పలు ఆసుపత్రిలో చూపించినా తగ్గడం లేదు. రెండు, మూడు రోజుల నుంచి కడుపునొప్పి విపరీతంగా రావడంతో సూక్యా ఇంటి పైకప్పుకు ఉన్న ఇనుప చువ్వతో తాడుతో ఉరేసుకున్నాడు. ఉదయం సూక్యా భార్య కాంతి తలుపు తెరిచి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి భార్య కాంతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నల్లగొండలో భారీ వర్షం

నల్లగొండ హైదరాబాద్ రోడ్డులో కురుస్తున్నవాన

నల్లగొండలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పది రోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలతో ఎండవేడిమి, ఉక్క పోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజలకు దాదాపుగా 30 నిమిషాల పాటు కురిసిన వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.

-నల్లగొండ,ఏప్రిల్ 12

తుల్జా భవానీ జాతరకు తరలనున్న గిరిజనులు

నేరేడుగొమ్ము(చందంపేట), ఏప్రిల్ 12 : మహారాష్ట్రలో ఆదివారం నుంచి ప్రారంభకానున్న తుల్జా భవానీ జాతరకు నేరేడుగొమ్ము మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు పెద్ద సంఖ్యలో శనివారం తరలనున్నట్లు పూజారి కేతావత్ జీవన్ భగత్ తెలిపారు. ముందుగా పెద్దమునిగల్ ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వాహనాల్లో తరలివెళ్లనున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జాతరలో పాల్గొనేందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. మండలంలోని పెద్దమునిగల్, చిన్నమునిగల్, బచ్చాపురం, దాసర్లపల్లి, తూర్పుతండా, మోసం గడ్డతండా, ధర్మరేఖ్యతండా, కిష్టతండా తదితర తండాలకు చెందిన గిరిజనులు ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు వారం రోజుల పాటు మహారాష్ట్రలోని తుల్జాపురం, కర్నాటలోని గుల్బర్గా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చీమకుర్తి(ద్వాళాంగన్ యాడి)–మహాసముద్రం లో జరిగే ఉత్సవాల్లో పాల్గొనున్నట్లు చెప్పారు. వారం రోజుల పాటు జరిగే యాత్ర ముగించుకొని తిరిగి పెద్దమునిగల్ ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకొని తీర్థప్రసాద వితరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో లైన్‌మన్ మృతి

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 12: పట్టణానికి చెందిన లైన్‌మెన్ కతోజి సోమాచారి గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శుక్రవారం సోమాచారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమాచారి పట్టణంలోని విద్యుత్ శాఖ టౌన్ –1లో లైన్‌మెన్‌గా నిస్వార్థంగా పనిచేశారని అన్నారు. సోమాచారి కండ్లను మిర్యాలగూడ డైమాండ్ నేత్రనిధికి అందిజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, కృష్ణారెడ్డి, వినోద్, సతీశ్, సైదాచారి, మారం శ్రీనివాస్, ఏడీ ఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్‌రెడ్డి, ఏఈలు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు పిచ్చిరెడ్డి మృతి

మిర్యాలగూడ రూరల్, : మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరెడ్డి పిచ్చిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీటీసీ కళావతీవెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పొట్ల వెంకటేశ్వర్లు, మల్గిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , ఒంటెద్దు రవీంద్రరెడ్డి, కొండెబోయిన శ్రీను, గజ్జల సత్యనారాయణరెడ్డి మా తంగి రవి, పిన్నం యాదగిరి, నగేశ్, శ్రీరాములు, రమణ హన్మంతరావు పాల్గొన్నారు.

నేడు నకిరేకల్‌లో బీఆర్ఎస్ సన్నాహాక సమావేశం

- హాజరు కానున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి

నకిరేకల్, ఏప్రిల్ 12 : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిర్వహించనున్న పార్టీ సన్నాహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సువర్ణగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి నకిరేకల్, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట, కేతేపల్లి మండలాల్లోని ప్రజాప్రతినిధులు, పార్టీలోని నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బెజ్జికల్ సహకార భవనంలో పెంట దిబ్బ తొలగింపు

బెజ్జికల్ సహకార సంఘంలో ఉన్న పెంట దిబ్బను ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న దృశ్యం

త్రిపురారం, ఏప్రిల్ 12: మండలంలోని బెజ్జికల్ సహకార సంఘం భవనంలో పెంటదిబ్బలు వేస్తున్నారని, వడ్లు ఆరబోస్తున్నారని, సొంత అవసరాల కోసం వాడకుంటున్నారని ఈనెల 10న నమస్తే తెలంగాణ దినపత్రికలో 'నిరుపయోగంగా బెజ్జికల్ సహకార సంఘం' కథనం ప్రచురిచింది. దీంతో అధికారులు స్పందించి గురువారం సాయంత్రం భవనంలో పెంటదిబ్బలు, తమ వస్తువులను ఖాళీ చేయించారు. సీఈఓ కొరివి నర్సయ్య మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నుంచి సహకార సంఘ భవనంలో ఎరువులు, విత్తనాలు రైతులకు ఉపయోగపడే విధంగా సహకార భవనాన్ని వినియోగించుకుంటామని తెలిపారు.

కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

శ్రీనాథపురంలో కొనసాగుతున్న ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు

హాలియా, ఏప్రిల్ 12 : మండలంలో యాసంగి ధాన్యం కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల యాసంగిలో సాగునీరు ఇవ్వకపోవడంతో అనుముల మండలంలో 7వేల ఎకరాల్లోనే రైతులు వరి సాగు చేశారు. దాంతో సాగు విస్తీర్ణం తగ్గి దిగుమతి తగ్గింది. ప్రభుత్వం మండలంలో రామడుగు, మారేపల్లి, శ్రీనాథపురం, పులిమామిడి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. గడిచిన వారం రోజుల్లో ఆయా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 11,750 బస్తాల ధాన్యం రైతుల వద్ద కొనుగోలు చేసింది. రామడుగు గ్రామంలో 4,304, మారేపల్లిలో 3,020, శ్రీనాథపురం గ్రామంలో2,981, పులిమామిడి గ్రామంలో 1,445 బస్తాల ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యాన్ని అధికారులు మిల్లుకు తరలించినట్లు ఏపీఎం కళావతి తెలిపారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోదీ

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్, ఏప్రిల్ 12 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశం సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతునందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. కట్టంగూర్‌లోని అమరవీరుల స్మారక భవనంలో శుక్రవారం జరిగిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయ న మాట్లాడారు. బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతు పబ్బం గడుపుకుటుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికివదిలేసిందన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రమవుతున్న ప్ర భుత్వం రైతులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గదర్శి సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, నాయకులు దండెపల్లి సత్తయ్య, పెంజర్ల సైదులు, మురారి మోహన్, చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, కట్ట బక్కయ్య, ఊట్కూరి యాదయ్య పాల్గొన్నారు.

నగదు పట్టివేత

చిట్యాల, ఏప్రిల్ 12 :పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలు నేపద్యంలో మండలంలోని వట్టిమర్తి స్టేజీ వద్ద శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. 68వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ సైదబాబు తెలిపారు.

'సిక్కులు జెండా పండుగను జరుపుకోవాలి '

చిట్యాల, ఏప్రిల్ 12 : ఈ నెల 13న పంజాబీ నూతన సంవత్సరం బైసాఖీ పండుగ సందర్భంగా 325వ ఖాల్సా సాజన దివస్‌ను ఘనంగా జరుపుకోవాలని గురుధర్మ ప్రచార పీఠం వ్యవస్థాపక అధ్య క్షుడు శిక్కు మత ప్రచార బోధకుడు జ్ఞాని బహదూర్ సింగ్ పిలుపునిచ్చాడు. సిక్కులందరూ తమ ఇళ్లపై సిక్కు మత జెండాను ఎగురవేసి, గురువులు ఉపదేశించిన మూల్ మంతర్ శ్లోకాన్ని పారాయణం చేసి అకాల్ తఖత్ ఆదేశాలను పాటిస్తూ పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 12 : గొల్లగూడలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతుల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు ఏడీఈ నమీద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు బస్టాండ్, డాక్టర్స్‌కాలనీ, గ్రీన్ ల్యాండ్ హాస్పిటల్, గొల్లగూడ, రామ్‌నగర్, బీటీఎస్, ఆర్టీసీ కాలనీ, క్రాంతినగర్, పద్మావతికాలనీ, దారు షాపకాలనీ ప్రాం తాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE
All the Public in General are hereby informed that originally one Srinivasa Gruha Nirmana Sahakara Sangam, Gollaguda, Nalgonda (Regn.No,160/TP/1969) had allotted the schedule property plot in favour of Late Manchikanti Jaggaiah S/o. Late Manchikanti Krishnaiah and subsequently he died on 06-01-1986. He had two sons 1) Late Manchikanti Pattabhi Ramulu 2) Manchikanti Narsaiah. Manchikanti Pattabhi Ramulu also died on 09-06-2019 and he had only son Manchikanti Krishna Murthy. After death of Late Manchikanti Jaggaiah his son Manchikanti Narsaiah and his Grand son Manchikanti Krishna Murthy S/o. Late Mamchikanti Pattabhi Ramulu are agreed to share the schedule property equally both Manchikanti Narsaiah and Manchikanti Krishnamurthy S/o. Manchikanti Pattabhi Ramulu and they submitted an application to the president Srinivasa Gruha Nirmana Sahakara Sangam, Gollaguda, Nalgonda intending to mutate the schedule property on the name of my clients 1) Manchikanti Krishnamurthy S/o. Late Pattabhi Ramulu and 2) Manchikanti Narsaiah with equal shares. And Manchikanti Narsaiah appeal in the application that he de¬cided to give his share to his only son Manchikanti Sravan Kumar. My claints Manchikanti Krishnamurthy S/o. Late Pattabhi Ramulu and Manchikanti Sravan Kumar S/o. Manchikanti Narsaiah submitted an application to the President, Srinivasa Gruha Nirmana Sahakara Sangam, Gollaguda, Nalgonda by submitting all the related docu-ments and the said society is intending to mutate the schedule property on the names of my clients (Manchikanti Krishnamurthy S/o. Late Pattabhi Ramulu and Manchikanti Sravan Kumar S/o. Narsaiah) with equal shares in the Association Records.
Therefore if anybody has got any objections are claim/charge over the above said property approach the below mentioned office within 15days with authenticated docu-ments in support of their claim. Otherwise my client would proceed to mutate the schedule property.
SCHEDULE PROPERTY
Open plot bearing Number (5) within the Sy.No.s 488, 489, 490 and 507 measuring 420 Sq.yards situated at Srinivasa colony, BTS , Gollaguda, Nalgonda Town & District , within Nalgonda Sub Registrar and District Registrar and Local limits of Nalgonda Municipality and bounded as follows,
North: Others land, South: 17' wide road, East: Plot No.4, West: 40' wide road.
VANAMA SHYAM PRASAD, Advocate
H.No.6-2-1595/22,
V.T.Road, Ramagiri, Nalgonda
Cell No.9247253466

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన
దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరి